www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 2 ఆగస్టు 2025

5

అన్నమయ్య

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

ప్రజావేదికలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

హాజరైన ప్రజలు

ఆటోలో వెళ్తున్న సిఎం

మూడేళ్లలో 'ఉక్కు' కల సాకారం

- కడపకు రూ.44 వేల కోట్ల పెట్టుబడులు
- వచ్చే ఏడాది నాటికి జిఎన్ఎస్ఎస్ పరుగులు
- రూ.30 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు
- డిసెంబర్ 26, 27వ తేదీల్లో గండికోట ఉత్సవాలు
- జమ్మలమడుగు పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న సిఎం చంద్రబాబు

చేనేత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/జమ్మలమడుగు రూరల్

కడప ఉక్కు పరిశ్రమ మూడేళ్లలో సాకారం కానుందని, 2008 డిసెంబర్ నాటికి రూ.4,500 కోట్లతో ఫేజ్-1 పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశామని, జిందాల్ కంపెనీ పనులు ప్రారంభించిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. శుక్రవారం జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని గూడెంచెరువు గ్రామంలో నిర్వహించిన పేదలసేవలో ప్రజావేదిక, పింఛన్ల పంపిణీ, గండికోటలో ఇన్వెస్టర్ల మీట్, టిడిపి కార్యకర్తల వరుస కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో నిర్వహించిన టిడిపి రాష్ట్ర మహానాడులో ఇచ్చిన హామీ మేరకు కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని హామీని నిలబెట్టుకున్నామన్నారు. వచ్చే ఏడాది నాటికి జిఎన్ఎస్ఎస్ కాల్వ పనులను కడప ముగింటకు చేరువ చేస్తామన్నారు. గండికోట పర్యాటక ప్రాంతాన్ని అమెరికాలోని గ్రాండ్ కెనాన్ తరహాలో అభివృద్ధి పరుస్తామని తెలిపారు. రూ.80 కోట్లతో శంకుస్థాపన చేశామని, శ్రీకృష్ణ దేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. గండికోట అభివృద్ధిని కొనసాగించడంలో భాగంగానే రూ.500 కోట్లతో పలు సంస్థలతో ఒప్పందాలు కుర్చుకున్నామని తెలిపారు. గండికోట, ఒంటిమిట్ట, పెద్దదర్గాలను అనుసందానిస్తూ స్పిర్చ్యువల్ హబ్‌గా మారుస్తామని చెప్పారు. రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని, కొప్పర్తి, ఓర్వకల్లు ప్రాంతాలను అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్ వంటి పరిశ్రమలు వచ్చాయని, భవిష్యత్‌లో ఇతర రాష్ట్రాలు సైతం సీమ వైపు చూసే రోజులొస్తాయని తెలిపారు. కడపలో స్టీల్‌ప్లాంట్, సోలార్, పంప్డ్ స్టోరేజీ, విండ్ సంస్థల ద్వారా 7,109 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన చేస్తామని తెలిపారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పాదన నిమిత్తం రూ.44 వేల కోట్లతో పెట్టుబడులు వస్తున్నాయన్నారు. జెఎస్‌డబ్ల్యూ రూ.ఐదువేల కోట్లు పెట్టు బడులు పెట్టనుందని తెలిపారు. జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని 12 చెరువులకు లిఫ్టు ఇరిగేషన్ సదుపాయం ద్వారా నీటి సదుపాయం కల్పిస్తామన్నారు. రూ.30 కోట్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. మరో రూ.30 కోట్లను యర్రగుంట్ల, జమ్మలమడుగు మున్సిపాలిటీల అభివృద్ధికి కేటాయిస్తు న్నామన్నారు. గండికోట పెండింగ్ పరిహారాన్ని త్వరలో మంజూరు చేస్తానని హామీనిచ్చారు. అనంతరం దీవెన అనే విద్యార్థిని, నాగమ్మ కుటుంబాలను పరిస్థితిని తెలుసుకుని ముగ్గురు ఔత్సాహికులకు వారి బాగోగులను చూడాలని ఆదేశించారు. గండికోటను ఆకర్షించేలా గండికోట వద్ద వ్యూపాయింట్ ఏర్పాటు చేస్తామన్నారు. ఎకోఫ్రెండ్లీ, టెంట్‌సిటీ, బోటింగ్‌తోపాటు లైటింగ్, రోప్‌వే, గ్లాస్ బాటమ్ వాక్‌వే, లైట్ అండ్ సౌండ్ సోలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రాండ్‌కెనాన్‌ను చూడటానికి సెప్టెంబర్ నాటికి హెలీరైడ్స్ మొదలు పెడతామన్నారు. కారవాన్ టూరిజం సర్వీసులు కూడా చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు సి.ఆదినారాయణరెడ్డి, పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి సి.భూపేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆటోలో ప్రజావేదికకు చంద్రబాబు : గూడెంచెరువులో చేనేత లబ్ధిదారుడు వేణుగోపాల్‌కు పింఛను పంపిణీ చేశారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు. మరో ఇంటివద్ద వెలిగండ్ల మునీంద్ర తాను పక్షవాతంలో బాధపడు తున్నానని తనకు పింఛను మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరగా వెంటనే మంజూరు చేయాలని కలెక్టర్ శ్రీధర్‌ను ఆదేశించారు. గ్రామంలో ఉల్సాల అలివేలమ్మ అనే లబ్ధిదారు ఇంటికెళ్లి వితంతు పింఛను అందించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించి సమస్యలు తెలుసుకున్నారు. పింఛను పంపిణీ అనంతరం ఆటోలో ప్రజావేదిక వద్దకు చేరుకున్నారు.

వెల్లువెత్తిన వినతులు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జమ్మలమడుగు మండల పరిధిలోని గూడెం చెరువు చేరుకున్న సమయంలో సభ అనంతరం అధిక సంఖ్యలో ఫిర్యాదులను వినతిపత్రాలు ద్వారా బాధితులు అందించేందుకు వెళ్ళగా బాధితులకు నిరాశ మిగిలింది. వాటిని ముఖ్యమంత్రికి ఇవ్వాలని చూస్తే ఆయన దగ్గర ఉన్న ఎస్కార్ట్స్ వినతి పత్రాలు తీసుకున్నారు.

వైసిపికి సూపర్ సిక్స్‌తో చెక్ : ఆది

వైసిపికి సూపర్ సిక్స్‌తో సూపర్‌గా చెక్కు పెడతామని ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి అన్నారు. జమ్మలమడుగు నియోజవర్గానికి 30 రకాల సమస్యలు ఉన్నాయని వాటిని నివేదిక ద్వారా సిఎంకు అందిస్తామన్నారు. చేనేత కార్మికుల ఉచితంగా విద్యుత్ అందిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాజోలి నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. టెక్స్టైల్ పార్కు అభివద్ధికి సహకరించాలని తెలిపారు. లోకేష్ తండ్రికి తగ్గ కాదు లోకేష్ తండ్రికి మించిన తనయుడని తెలిపారు.

42 మంది మార్గదర్శకుల గుర్తింపు : కలెక్టర్

జమ్మలమడుగు నియోజకవర్గంలో 42 మంది మార్గదర్శకులను గుర్తించామని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ తెలిపారు. ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జమ్మలమడుగు పి4పై నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గూడెంచేరువు గ్రామంలో 1840 కుటుంబాలు ఉన్నాయన్నారు. అందులో అధిక భాగం చేనేత రంగంపై ఆధారపడిన వారేనన్నారు. 432 కుటుంబాలు చేనేత వత్తిపై ఆధారపడి మరమగ్గాలు, చేతి మగ్గాలు అవసరమని తెలిపారు. 141 కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ బంగారు కుటుంబాలను నాలుగు కేటగిరీలుగా వర్గీకరించడం జరిగిందన్నారు.

పింఛను పంపిణీ చేస్తున్న సిఎం

మానసిక వికలాంగురాలి సమస్య వింటున్న చంద్రబాబు

బొప్పాయికి గిట్టుబాటు ధర కల్పిస్తాం

- కలెక్టర్ చామకూరి శ్రీధర్

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

బొప్పాయి పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రైతులు, దళారీ వ్యవస్థ, వ్యాపారస్తులతో సమన్వయం చేసి రైతుకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ శ్రీధర్ చామకూరి రైతులతో అన్నారు. శుక్రవారం మండలం హార్టికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో బొప్పాయి రైతులు, రైతు సంఘాలు, ట్రేడర్స్ వ్యాపారస్తులతో ధరలపై నిర్వహించిన అవగాహనా సదస్సు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కుడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డిలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరగా దెబ్బతినే బొప్పాయి పంటకు రైతులు, దళారీ వ్యవస్థ, వ్యాపారస్తులతో సమన్వయం చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దళారీ వ్యవస్థ రైతులను మోసం చేస్తున్నట్లు, తూకాల్లో తేడాలు ఉన్నట్లు పలువురు అభిప్రాయాలు వ్యక్తపరిచారని వాటన్నింటినీ బేరీజు వేసుకుని రైతుకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని పీలేరులో ఒక రేటు, మదనపల్లిలో మరో రేటు ఉందని దళారులందరూ సిండికేట్ వేసి ఈ ప్రాంతంలో ధరలు తగ్గించారనే ఆరోపణల నేపథ్యంలో పూర్తిస్థాయిలో విచారించి రైతులకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మామిడి టెక్నిక్ తరహాలో బొప్పాయి పంట రైతులకు నష్టం చేకూరిస్తే సంబంధిత దళారీ వ్యవస్థపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. బొప్పాయి వ్యాపారస్తులు, సేట్లు సిండికేట్‌గా ఏర్పడి ధరలు భారీగా తగ్గిస్తున్నారన్న అంశంపై పూర్తిస్థాయిలో విచారించి దళారుల మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఢిల్లీ నుంచి పంట కొనుగోలు చేసే వ్యాపారస్తులు దళారులకు కిలో రూ.12లు చొప్పున చెల్లిస్తున్నామని అయితే రైతుకు రూ.7లు ఇస్తున్నట్లు తెలిపారన్నారు. అనధికారిక దళారులు ఉండటం, ఆ దళారులకు సబ్ దళారులు ఉండడం, రవాణా, సూటులో తేడాలు, హమాలీ ఇతర ఖర్చులు తదితర కారణాలు వెళ్లడైనట్లు పేర్కొన్నారు. రైతులు, దళారులు, కొనుగోలు చేసే వ్యాపారస్తుల బృందాలతో సమస్యలు తెలుసుకొని రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. తూకాల్లో మోసాలు జరగకుండా చూడడంతో పాటు రైల్వేకోడూరు చుట్టుపక్కల ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయించి ఏ లారీ ఎలా వెళ్తుంది అనే విషయాలను కూడా వెలికి తీస్తామన్నారు. రైతులకు నష్టం కలిగించే వ్యవస్థపై దృష్టి సారించి ఆ మేరకు చర్యలు తీసుకుంటామని రైతులకు వివరించారు. ప్రభుత్వం కూడా ఈ అంశంపై దృష్టి సారించిందని వచ్చే వారంలోగా బొప్పాయి పంటకు కనీస గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మామిడి టెక్నిక్ తరహాలో రైతులను మోసం చేసే వ్యవస్థను ఎలాంటి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. బొప్పాయి పంట పక్వ దశకు రాకముందే కోతలు కోయవద్దని రైతులకు సూచించారు. ఈ సదస్సులో జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి, ఎడిలు, తహశీల్దార్ అమర్నాథ్, ఎంపిడిఒ నాగార్జునరావు పాల్గొన్నారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

ప్రజాశక్తి మదనపల్లె అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం శ్రీనివాసులు

విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కోరుతూ ప్రజా సంఘాలు 5న ధర్నా నిర్వహిస్తున్నామని సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కృష్ణప్ప అన్నారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్ ఆవరణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్ ప్రారంభించిన స్మార్ట్ మీటర్లు, ట్రూఅప్, ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలతో పాటు సెకి ఒప్పందం, అదానికి భూముల అప్పగింత వంటి విధానాలను చంద్రబాబు కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరిద్దరి ప్రభుత్వాలకు తేడా లేదని, ప్రధాని నరేంద్రమోడీ చేతిలో ఇద్దరూ కీలుబొమ్మలుగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్‌లో వామపక్ష పార్టీలు సమరశీల పోరాటం చేయడంతో మమతా బెనర్జీ ప్రభుత్వం బిగించకుండా వెనక్కి తగ్గిందన్నారు. చుట్టుపక్కల రాష్ట్రాలైన తమిళనాడు, తెలంగాణలో స్మార్ట్ మీటర్లను బిగించలేదన్నారు. విద్యుత్ భారాల దెబ్బకు విజయనగరం, విశాఖపట్నంలో ఫెర్రో ఎల్లాయిస్ కంపెనీలు మూతపడ్డాయని, గార్మెంట్ ఫ్యాక్టరీలు సంక్షోభంలో ఉన్నాయని తెలిపారు. ప్రతిపక్షంలో స్మార్ట్ మీటర్లను బిగిస్తే పగలకొట్టాలని పిలుపునిచ్చిన మంత్రి లోకేష్ అధికారంలోకి రాగానే బిగిస్తున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ జరుగుతున్న ప్రజా పోరాటాలు విస్తృతం కావాల్సిన అవసరం ఉందని, అందుకోసం 5న ప్రజాసంఘాల ఐక్య వేదిక నిర్వహించు ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం నాయకులు నాగరాజు, వాల్మీకి సంఘం నాయకులు నరసింహులు పాల్గొన్నారు.

పింఛను పంపిణీ చేస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సంక్షేమానికి ఆద్యుడు నారా చంద్రబాబు నాయుడని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 2,18,285 పింఛన్లను అందిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో ఈ నెల నుంచి 3,987 నూతన వితంతు పింఛన్లు మంజూరు చేశామని తెలిపారు. గత నెల వరకూ 2,14,298 పింఛన్లు అందజేసేవారమని చెప్పారు. ఈ నెల నుంచి వీటికి అదనంగా వితంతు పింఛన్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాసుబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్‌రెడ్డి, టిడిపి పట్టణం అధ్యక్షులు బోనమల ఖాదర్‌వల్లి, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : సిఐ

ప్రజాశక్తి-పీలేరు

పోలీసు చట్టాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉంటూ, పది మందికి సాయపడాలని పీలేరు పట్టణ సిఐ పి.యుగంధర్ తెలిపారు. శుక్రవారం సిఐ స్థానిక కోటపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీసు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు అనుసరిస్తూ, బాల్య వివాహాలకు దూరంగా ఉంటూ, మంచి విద్యతోపాటు ఉన్నతమైన భవిష్యత్తుకు గట్టి పునాదులు వేసుకోవాలని చెప్పారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టాల పట్ల కూడా తగిన అవగాహన పొందాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల విషయంలో అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలియజేశారు. విద్యార్థులు తమ సాధారణ విద్యతోపాటు కెరీర్ గైడెన్స్‌పై కూడా అవగాహనతో పాటు, శ్రద్ధ చూపిస్తూ ఏకాగ్రతతో విద్యాభ్యాసంలో ముందుండాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విధులను బాధ్యతగా పూర్తి చేయాలి : జెసి

మాట్లాడుతున్న జెసి ఆదర్శ రాజేంద్రన్

ప్రజాశక్తి-రాయచోటి

ఈ నెల 15న స్థానిక పోలీసు పెరేడ్ మైదానంలో జరిగే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో కన్నుల పండుగగా నిర్వహించి విజయవంతం చేయాలని జెసి ఆదర్శ రాజేంద్రన్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వేడుకలలో అధికారులకు కేటాయించిన విధులు సమన్వయంతో పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని, వేదికను అందంగా అలంకరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిధులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సూచించారు. ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు అందరికీ పంపించాలన్నారు. పెరేడ్ మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండుగ సాగేలా సంసిద్ధం చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ అభివ ృద్ధి పథకాల కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ వివిధ శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు పెరేడ్ మైదానంలో షామియానా, కుర్చీలు, బారికేడింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని ఆర్‌డిఒ, తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్‌లకు సూచించారు. జాతీయ జెండా ఎగరవేయుట, వేదిక అలంకరణ, సీటింగ్ ఏర్పాట్లు, తాగునీటి ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఉద్యోగులకు ప్రశంసా పత్రాల జారీ, ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు పంపిణీ తదితర అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎఎస్‌పి వెంకట రత్నం, డిఆర్‌ఒ మధుసూదనరావు, ఆర్‌డిఒ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సిట్‌తో దర్యాప్తు చేయించాలి : ప్రజాసంఘాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : బుద్ధుడికొండలో జరిగిన విగ్రహం తల తొలగింపుపై సిట్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేయాలని సోమవారం ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు, బాస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల మోహన్, వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు, రాష్ట్రీయ గిరిజన సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు కోనేటి దివాకర్ మాట్లాడుతూ నెల రోజుల క్రితం బుద్ధిడి తలను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించడంతో నిర్వాహకులు బాస్ అధ్యక్షులు పిటిఎం శివప్రసాద్, ఆ సంఘ సభ్యులు నిరసన తెలియజేయడం రాజ్యాంగబద్ధమే తప్ప మరోటి కాదన్నారు. ఎస్‌పి ఈ ఘటనను వ్యక్తిగతంగా తీసుకొని బాస్ నాయకులపై కక్ష సాధింపుచర్యలకు పాల్పడడం తగదన్నారు. శివప్రసాద్‌ను జిల్లా ఎస్‌పి తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. బుద్ధుడి ఘటనలో సిఐను సస్పెండ్ చేశారంటే ఎస్‌పి కక్షసాధింపు చర్యలు ఎలా ఉన్నాయెూ అర్థం చేసుకోవచ్చునన్నారు. ఎస్‌పి సానుకూలంగా స్పందిచకపోతే ప్రభుత్వం కల్పించుకుని సిట్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో బాస్ నాయకులు పీర్‌బాషా, సిఐటియు నాయ కులు నాగరాజు, విఆర్‌ఎస్‌ఎస్ నాయకులు సుదర్శన్ బాబు పాల్గొన్నారు.

వసతి గృహాల నిర్వహణపై నిర్లక్ష్యం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్ : జిల్లాలోని ప్రభుత్వ వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో నెలకొన్న పారిశుధ్య, ఆరోగ్య సమస్యల వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురువుతున్నారని వైసిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు జంగంరెడ్డి కిషోర్‌దాస్ అన్నారు. సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ శుక్రవారం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ శ్రీధర్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని చాలా హాస్టళ్లలో పారిశుధ్య పరిస్థితులు అత్యంత దిగజారిన స్థితిలో ఉన్నాయని తాగునీటి సమస్యలు, నేలపై నిద్రించాల్సిన పరిస్థితులు, దోమల దాడులతో విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారు. చాలా హాస్టళ్లలో దుప్పట్లు, దోమతెరలు పంపిణీ కాలేదని మరుగుదొడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్నారు. తలుపులు లేని మరుగుదొడ్లతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మణికంఠరెడ్డి, అబ్దుల్లాఖాన్, లోకనాథం, నరేష్, హేమంత్, శివకుమార్, బాబు గౌడ్, ఫయాజ్, అంజద్‌బాషా, శివకుమార్, జీవన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్‌టిఎ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరాజు

ఒకే సర్వీసు రూల్స్ ఉండాలి : ఎన్‌టిఎ

ప్రజాశక్తి రాయచోటి

పాఠశాల విద్యా శాఖ అజమాయిషీలో ఉన్న పంచాయతీ రాజ్, మున్సిపల్ స్కూళ్లను కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని దానిలో పనిచేస్తున్న టీచర్లకు ప్రభుత్వ టీచర్లతో సమానంగా అన్ని రకాల ఉద్యోగోన్నతులు ఇవ్వాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టిఎ) రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు పేర్కొన్నారు. పట్టణంలోని జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2020-2021 సంవత్సరంలో ఆస్తులతో సహా కొన్ని ఎయిడెడ్ స్కూళ్లను ఎలా అయితే టేకెన్ ఓవర్ చేసుకొని ఆ టీచర్లకు ప్రభుత్వ టీచర్ల హోదా కల్పించారో అదే విధంగా పంచాయితీ రాజ్, మున్సిపల్ స్థానిక సంస్థల పాఠశాలలను కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఆ టీచర్లకు కూడా ప్రభుత్వ టీచర్ల హోదా కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు నరసింహారెడ్డి, వేణుగోపాల్‌రావు, శివభాస్కర్, రెడ్డప్పరెడ్డి, మోహన్ నాయక్, సుబ్బారెడ్డి, శివప్రసాద్, అసదుల్లా, బచ్చల శ్రీనివాసులు, తిరుపతి శ్రీనివాసులు, నాగరాజ, రెడ్డయ్య, రెడ్డేన్న, కులశేఖర్‌రెడ్డి, వెంకట్రామరాజు, రెడ్డయ్యరాజు పాల్గొన్నారు.

బాస్ నిరసనకు అనుమతి లేదు : డిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఈ నెల 9వ తేదీన భారతీయ అంబేద్కర్ సేన చలో మదనపల్లె నిరసన ర్యాలీకి అనుమతి లేదని డిఎస్‌పి మహేంద్ర అన్నారు. శుక్రవారం ఒకటో పట్టణ పోలీసుస్టేషన్‌లో సిఐలు కళా వెంకటరమణ, రామచంద్రలతో కలిసి విలేకరుల సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ బుద్ధుడి తల తొలగింపు విషయంలో ఇద్దరు చిన్నారులు చేసిన ఆకతాయి పనేనని కేసును చేదించడం జరిగిందన్నారు. పిల్లల తల్లిదండ్రులతో ఎస్‌పి సమావేశం ఏర్పాటు చేసి కేసు రిసాల్వ్ చేశారని పేర్కొన్నారు. బాస్ తన సొంత ప్రయోజనాల కోసం లా అండ్ ఆర్డర్‌ను తప్పుదోవ పట్టిస్తూ చట్టాన్ని చేతిల్లోకి తీసుకొని నిరసన దీక్షలకు పిలుపునివ్వడం తగదన్నారు. చలో మదనపల్లె కార్యక్రమానికి ఎలాంటి అనుమతి లేదని, 19 మందిని గుర్తించి వారికి నోటీసులు ఇచ్చామని తెలిపారు. చట్టాన్ని అతిక్రమించి ఎవరైనా నిరసన ర్యాలీలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

బస్సును ప్రారంభిస్తున్న ఎంఇఒ వెంకటేష్‌నాయక్

ఇంజినీరింగ్ విద్యార్థులకు బస్సు సౌకర్యం

ప్రజాశక్తి-సుండుపల్లె

ఇంజనీరింగ్ విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్‌నాయక్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో బిట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల కోసం ఆ కళాశాల చైర్మన్ భాస్కర్ సుండుపల్లె నుంచి నూతనంగా బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. మారుమూల సుండుపల్లి మండలం నుంచి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం వలన ఇంజినీరింగ్ వైపు ఎక్కువమంది మక్కువ చూపే అవకాశం ఉందన్నారు. చాలామంది సుదూర ప్రాంతాల్లో ప్రయివేట్ హాస్టళ్లల్లో ఉంచి చదివించేందుకు ఆసక్తి చూపకపోవడం వలన విద్యకు దూరమవుతున్నారని అన్నారు. తక్కువ ఖర్చుతో రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రిబ్బన్ కటింగ్ చేసి బస్సు సౌకర్యాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ భాస్కర్, ఉపాధ్యాయులు ఆంజనేయులు, వెంకటరమణ నాయక్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ నాగేశ్వరరావు, బిసి నాయకులు మునిస్వామి, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం : నిస్సార్

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

వైసిపిలో ప్రతి నాయకుడు, కార్యకర్తకు వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని మదనపల్లి వైసిపి సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే దేశాయితిప్పారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెంగంవారిపల్లి గ్రామం బాలినాయునిపల్లెకు చెందిన వైసిపి సీనియర్ నాయకులు కుర్ర వెంకటరమణ (70)గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. ఈ సందర్భంగా వేర్వురుగా మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆయనకు నివాళులర్పించారు. పార్టీకి విధేయతగా ఉన్న సీనియర్ నాయకుడిని కోల్పోవడం పార్టీకి తీరని లోటు అన్నారు. పార్టీ అధిష్టానం నుంచి క్రింది స్థాయి నాయకుల వరకు ప్రతి కార్యకర్తను ఆదుకోవడం, వారి కుటుంబానికి భరోసాను కల్పించడం నాయకులగా తమ బాధ్యత అన్నారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో వైసిపి మండల ప్రధాన కార్యదర్శి ఖాదర్ బాషా, మాజీ సర్పంచ్ నవాజ్, జకియాఖానం, ఎర్రయ్య, శ్రీనివాసలు శెట్టి, కదిరప్ప రియాజ్, కాలేశా, గంగరాజు, పాల్గొన్నారు.

పాల డెయిరీపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న మేనేజర్, నాగభూషణం

మహిళల అభివృద్ధే 'శ్రీజ' లక్ష్యం

ప్రజాశక్తి-కలికిరి

మహిళల అభివృద్ధే శ్రీజ పాల డెయిరీ లక్ష్యమని శ్రీజ పాలశీతలీకరణ ప్రాంతం ఏరియా మేనేజర్ ఈశ్వరయ్య పేర్కొన్నారు. మహిళా సభ్యుల శిక్షణ కార్యక్రమం జైకా ప్రాజెక్ట్ సహకా రంతో మహిళా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీజ నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డ్ సహకారంతో ప్రపం చంలో మహిళల పాల ఉత్పత్తిదారుల కోసం ఏర్పడిన సంస్థ అని, మహిళా పాల ఉత్పత్తిదారులే బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ అండ్ చైర్మన్ వరకు అందరూ మహిళా పాల ఉత్పత్తిదారులు ఉండటం విశేషమన్నారు. శ్రీజ 11 సంవత్సరాలుగా పాల సేకరణ మహిళా ఉత్పత్తిదారుల నుంచే 7.5 లక్షల పైచిలుకు పాలన్ను సేకరిస్తుందని అన్నార సేకరిస్తుందని, పాలను ప్రాసెసింగ్ తర్వాత మదర్ డైరీ సహకారంతో మార్కెటింగ్‌లో పాలు, పాల ఉత్పత్తులు వినియోగదాలకు అందుబాటులో ఉంటున్నాయన్నారు. కార్యక్రమంలో ఏరియా సూపర్‌వైజర్ షబ్బీర్, తేజ, పురుషోత్తం పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కరపత్రాలను చూపుతున్న వైసిపి నాయకులు

జగన్ పాలనలోనే నిరుపేదలకు లబ్ధి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే నిరుపేద కుటుం బాలకు సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూరిందని వైసిపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రేణుమాకులపల్లె, ఎద్దులవారిపల్లె, ఎర్రసాని పల్లెల పంచాయతీలలో పలు గ్రామాలలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్తూ క్యూఆర్ కోడ్ కరపత్రాలను పంచుతూ గత వైసిపి పాలన, ప్రస్తుత కూటమి పాలన ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని మహిళలు చెబుతున్నారని అన్నారు. రైతుల పరిస్థితి మరి దారుణంగా ఉందని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక రైతులు తీవ్ర వేదనలో ఉన్నారని అన్నారు. గతంలో రైతు భరోసా సకాలంలో అందేదన్నారు ఇప్పుడు ఇప్పుడు పేరుకే అన్నదాత సుఖీభవ అన్నారే గాని ఇప్పటివరకు ఇచ్చింది లేదన్నారు. గత ప్రభుత్వం రైతులకు పంట బీమా చెల్లించడంతో నష్టపరి హారం వచ్చేదన్నారు ఇప్పటి ప్రభుత్వం పంట బీమా కూడా చెల్లించకపోవడంతో నష్టపరిహారం కూడా అందే పరిస్థితి కాన రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సూపర్ సిక్స్ పథకాల హామీలను అమలు పరిచి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు అహ్మదాబి రెడ్డి నారాయణ, సుగుణమ్మ, మండల పార్టీ కన్వీనర్ చౌడేశ్వర్, సర్పంచుల సంఘం అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కరీం తదితరులు పాల్గొన్నారు.

నేడు వెలిగల్లు కుడికాలువకు నీరు విడుదల

ప్రజాశక్తి-గాలివీడు

వెలిగల్లు ప్రాజెక్టు నుంచి కుడి కాలవకు నీటిని ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా నీటిని విడుదల చేయనున్నట్లు ప్రాజెక్టు డిఇఇ బి.భాస్కర్‌బాబు తెలిపారు. కుడికాలు వైపు సాగు చేసుకునే రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయాని అన్నారు. రైతులు ఈ నీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

అన్నమయ్య జిల్లా, కలకడ మండలం యర్రయ్య గారిపల్లి గ్రామం, బి.వడ్డేపల్లికు చెందిన తరిగొండ రఘురామ భార్య తరిగొండ అరుణమ్మ కు చెందిన పాస్ పోర్ట్ నెంబర్ **T2509595** కల పాస్‌పోర్ట్ పడిపోయినది. ఒరిజినల్, జిరాక్స్ నిమిత్తం 20.07.2025 తేదీన వీరబల్లి మండలం నుంచి రాయచోటికి పోవుటకు బస్సు కోసం వేచి ఉండగా బస్సు ఎక్కే క్రమంలో నా బ్యాగు పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికినచో పై చిరునామాకు గాని **9014537832** మొబైల్ నెంబర్‌కు గాని తెలుపగలరు.

వేగవంతంగా పింఛన్ల పంపిణీ : 'ముక్కా'

ప్రజాశక్తి-పుల్లంపేట

వేగవంతంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ల పంపిణీ లో కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పాల్గొన్నారు. అర్హులైన పింఛను దారులకు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పింఛన్ పొందడం తాము ఇచ్చే సహాయం కాదని ఇది ప్రజల హక్కని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు లాంటి వారికి నిత్యం ఉపాధి సహా యంగా ఈ పింఛన్‌లు అందుతాయని వారు పేర్కొన్నారు. నిజమైన అవసరంలో ఉన్న ప్రతి అర్హుడికి భరోసా అందేలా చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతా యని అన్నా రు. సంక్షేమ పథకాల అమలుపై కూటమి ప్రభుత్వం అత్యంత నిబద్ధతతో పని చేస్తోంది. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్‌నాయుడు కూటమి నాయకులు పాల్గొన్నారు. **నిమ్మనపల్లె :** మండలంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల నగదు పంపిణీ ప్రక్రియ వేగవంతంగా జరుగుతున్నాదని, నిమ్మనపల్లి మండలం మొదటి స్థానంలో నిలిచిందని ఎంపిడిఒ రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం మండలంలో జరుగుతున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని డిప్యూటీ ఎంపిడిఒ బాలరాజు తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 5074 పింఛన్‌దారులు ఉండగా 4853మంది పింఛనుదారులకు రూ.2.16 కోట్ల పింఛన్ నగదును 95.75శాతం మధ్యాహ్నం 3 గంటలకే పంపిణీ చేసి జిల్లాలో మొదటి స్థానంలో నిలవడం జరిగిందన్నారు. **కలికిరి:** టిడిపి తోనే అర్హులందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందుతాయని పల్లవోలు మాజీ సర్పంచ్ ఎస్.కె షాబుద్దీన్ పేర్కొన్నారు. మండలంలోని గడిలో కొత్తగా మంజూరైన ఏడుగురికి పింఛన్లను పంపిణీ చేశారు. **రామాపురం :** వృద్ధులకు ఇంటి పెద్ద కొడుకుల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నెల మొదటి రోజున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ తో జీవితంపై భరోసా కల్పిస్తున్నాడని టిడిపి నాయకులు అంజనా రెడ్డి పట్టాభిరెడ్డి, వెంకట్రాంరెడ్డి శివారెడ్డి పేర్కొన్నారు. మండలంలో 13 పంచాయతీలలో 5003 మందికి రెండు కోట్ల 16 లక్షల 36 వేల 500 ఎన్టీఆర్ భరోసా కింద పెన్షన్లు పంపిణీ చేసినట్టు ఎంపిడిఒ జాషువా తెలిపారు. మండ లంలో ఆగస్టు నెలలో 77 మందికి కొత్త పెన్షన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. **నందలూరు :** నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో 14 మంది మహిళలకు నూతనంగా పింఛన్లను అందించినట్లు నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సూర్యనారాయణ తెలిపారు ఇంటింటికి వెళ్లి లబ్ధిదా రులకు పిం ఛన్‌ను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

పుల్లంపేట : వృద్ధులకు పింఛన్ నగదును అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్, రూపానందరెడ్డి

ఎంబిఎ ఫలితాల్లో సత్తా చాటిన 'శ్రీసాయి' విద్యార్థులు

ఎంబిఎ పరీక్ష ఫలితాల్లో సత్తాచాటిన విద్యార్థులు

ప్రజాశక్తి-రాయచోటి

పట్టణంలోని శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాల ఎంబిఎ విద్యార్థులు తమ ప్రతిభతో మరోసారి విశేషమైన విజయాన్ని అందుకున్నారని కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఇటీవల యూనివర్సిటీ విడుదల చేసిన ఎంబిఎ మొదటి, రెండవ సంవత్సరం సెమిస్టర్ ఫలితాల్లో సత్తాచాటి అగ్ర స్థానాల్లో నిలిచారని అన్నారు. బి.అమృత 85 శాతం మార్కులతో ప్రథమ ర్యాంకు,ఎస్. రుమానా 81.62 శాతం మార్కులతో ద్వితీయ ర్యాంకు,డి. శ్రావణి 81.12 శాతం మార్కులతో తృతీయ ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రగాములుగా నిలిచారని వెల్లడిం చారు. ఈ ఘన విజయం విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత, కళాశాల కల్పిస్తున్న విద్యా మౌలిక వసతుల కల్పనేనని పేర్కొన్నారు. ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపక బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్క విద్యార్థికి నైపుణ్యాభివృద్ధికి అవసరమైన వర్క్‌షాప్‌లు, ఇంటర్న్‌షిప్, ప్లేస్‌మెంట్ శిక్షణలు, పరిశ్రమలకు అనుగుణమైన శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అందిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులకు పఠనంలో అంకితభావం, క్రమశిక్షణ అవసరమని, ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని సూచిం చారు. ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, వైస్ ప్రిన్సిపల డాక్టర్ వెంకటరమణ, మేనేజ్మెంట్ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్, అధ్యాపక బృందం విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. వారు మేనేజ్మెంట్ విభాగ విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, కళాశాల విద్యా ప్రమా ణాలను మరింత ఉన్నతంగా తీసుకెళ్లే దిశగా కొనసాగుతామని పేర్కొన్నారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎప్పటికప్పుడు విద్యా నాణ్యతను మెరుగుపరచడంలో ముందుండి, విద్యార్థుల భవిష్యత్తుకు మేలైన వేదికగా నిలుస్తోందని అన్నారు.

అభాగ్యుల ఆకలి తీరుస్తున్న ఫుడ్‌బ్యాంక్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్థానిక ఆర్‌టిసి బస్టాండ్‌లో గత ఐదేళ్ల క్రితం హెల్పింగ్ మైండ్స్ ఏర్పాటు చేసిన ఫుడ్ బ్యాంక్‌లో ఎంతోమంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అన్నార్తుల ఆకలి తీర్చడానికి ఆహారం అందు బాటులో ఉంచుతున్నారు. శుక్రవారం హెల్పింగ్ మైండ్ సభ్యుడు నవీన్ తమ్ముడు ప్రశాంత్ జ్ఞాప కార్థం ఫుడ్ బ్యాంక్‌లో ఆహారం అందుబాటులో ఉంచి అభాగ్యుల ఆకలి తీర్చడమే కాక మదన పల్లె జిల్లా ఆసుపత్రిలో రక్తదానం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జి.కృష్ణమూర్తి సతీమణిపద్మావతమ్మ పుట్టినరోజు పురస్కరించుకొని ఫుడ్ బ్యాంకులో ఆహారం అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ఫుడ్ బ్యాంక్ ద్వారా ఎంతో మంది అన్నార్తుల ఆకలి తీరుతోందన్నారు. పుట్టిన రోజు వేడుకలు, వర్ధంతి కార్యక్రమాలు, వివాహాది శుభకార్యాల సందర్భంగా మిగిలి పోయిన ఆహా రాన్ని ఫుడ్ బ్యాంకులో అందుబాటులో ఉంచడం ద్వారా బస్టాండ్, చుట్టుపక్కల ఉన్న అభాగ్యులు, నిరాశ్ర యులు ఆహారం తీసుకొని ఆకలిని తీర్చుకుంటారని అన్నారు. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో సాటి మనిషి ఆకలి తీర్చడానికి ముందుకు రావాలని కోరారు.జి.కృష్ణమూర్తి మాట్లా డుతూ పుట్టిన రోజు, వేడుకలు ఆర్భాటాలు లేకుండా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో యువత ముందు ఉండాలని, ఫుడ్ బ్యాంక్ ఆలోచన చాలా గొప్పదని పేర్కొన్నారు.

ఫుడ్ బ్యాంక్‌లో ఆహార పొట్లాలను ఉంచుతున్న కృష్ణమూర్తి దంపతులు

బాలుర వసతి గృహంలో ఎండిపిఒ ఆకస్మిక తనిఖీ

పుల్లంపేట : రికార్డులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ జయశ్రీ

ప్రజాశక్తి-పుల్లపేట

మండల కేంద్రంలోని శ్రీరాములమిట్టలో ఉన్న సమీకృత బాలుర వసతి గృహాన్ని శుక్రవారం ఎంపిడిఒ జయశ్రీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ భోజనశాల, మధ్యాహ్నభోజనం, విద్యార్థులు అందించే శుద్ధమైన తాగునీరు, పారిశుధ్యం, మరుగుదొడ్ల నిర్వహణ బుగున్నాయని ప్రశంసించారు. హాస్టల్లో ప్లాంటేషన్ కూరగాయల పెంపకం బాగుందన్నారు. విద్యా ర్థుల హాజరు, రికార్డ్ మెయింటినెన్స్, స్టాక్ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. ఎంపిడిఒ విద్యార్థులతో కలిసి హాస్టల్లో అల్పాహారం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి హాస్టల్లో భోజనం చేసి పాఠశాలకు వెళ్లి బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక చొరవ తీసుకోవాలని హాస్టల్ వార్డెన్‌కు తెలిపారు.

జడ్‌పి హైస్కూల్‌లో ఎంఇఒలు..

పుల్లంపేట : స్థానిక జడ్‌పి హైస్కూల్‌లో శుక్రవారం ఎంఇఒలు చక్రధర్‌రాజు, నాగ తిరుమలరావు ఆకస్మిక తనిఖీ చేశారు. మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ పాఠశాలలోని తరగతి గదులను, వంటశాలలను, మరుగుదొడ్లను చుట్టుపక్కల పరిసరాల పరిశుభ్రత గురించి ఆరా తీశారు. వత్తలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు.ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అందించాలని తెలిపారు. బియ్యం, గుడ్లు తదితర వాటి గురించి ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.విద్యార్థులకు సంబంధించి ఎటువంటి సమస్యలు తలెత్తిన తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సిఆర్‌పిలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

జడ్‌పిహైస్కూల్‌లో వంటగదిని పరిశీలిస్తున్న ఎంఇఒలు

తల్లిపాలు బిడ్డకు సంజీవని

ప్రజాశక్తి-కలికిరి

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

తల్లి పాలు బిడ్డకు సంజీవనిలాంటివని ప్రతి తల్లి శిశువుకు ప్రసవం అయిన అరగంట లోపే పాలు శిశువుకు పట్టించాలని మేడికుర్తి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ లక్ష్మీ ప్రసన్న, సిడిపిఒ భారతి తెలిపారు. ఈనెల 1 నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు కలిసి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మండలం లోని మేడికుర్తి పిహెచ్‌సిలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన తల్లుల అవగాహనా సమావేశంలో తల్లి పాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుచు తల్లిపాలకు ప్రత్యామ్నాయం వేరే ఏమి లేదని, తల్లి పాలు స్వచ్ఛమైనవి, కల్తీ లేనివి, ఖర్చు లేనివి అన్నారు. బలవర్ధకమైన ఆహరం శిశువుకు తల్లి పాలు రూపంలో మొదటి ఆరు నెలలు తప్పక ఇవ్వాలని అన్నారు. పుట్టిన అరగంట లోపే తల్లిపాలు శిశువుకు ఇవ్వడం ప్రారంభించాలని అన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ తల్లిపాలవలన శిశువుకు వ్యాధినిరోధక శక్తి పెరిగి అంటువ్యాధులకు గురికాకుండా ఆరోగ్యాంగా ఉండేందుకు తోడ్పడతాయని, అన్నారు. తల్లికి, బిడ్డకు మధ్య బంధం మరింత బలపడుతుందని అన్నారు. తల్లిలో గర్భాశయం యాదస్తానానికి రావడానికి సాధ్యమవుతుందని, తల్లిలో రక్తస్రావం నిలిచిపోవడానికి సహాయపడు తుందని అన్నారు. వెంటనే తల్లి మళ్ళీ గర్భం ధరించకుండా శిశువుకు తల్లిపాలు ఇవ్వడం వల్ల సాధ్యం అవుతుందని తెలిపారు. తల్లి పాలు శిశువుకు సులభంగా జీర్ణం అవుతాయని, తల్లి పాలు ఇవ్వడం వల్ల తల్లి కి గర్భాశయ కేన్సర్, రక్తపోటు, షుగర్ నియంత్రణ లో ఉంటాయని అన్నారు.కార్యక్రమం లో ఆరోగ్య పర్యవేక్షకులు సుధాకర్, గిరిజమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అరుంధతి, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగింపు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-గాలివీడు

పాఠశాలలో కొమ్మలు తొలగించిన చెట్టు

మండల కేంద్రమైన గాలివీడులోని స్థానిక పెద్దూర్ కస్బాలో ఉన్న ఉర్దూ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఉన్న రెండు చెట్ల కొమ్మలు పెరిగి విద్యుత్ తీగలకు తాకుతున్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రుల సూచనలతో 'పొంచి ఉన్న ముప్పు' అనే శీర్షికతో ప్రజాశక్తి దినపత్రిలో వార్త ప్రచురితమైంది. ఈ కథానికి స్పందించిన ట్రాన్స్‌కో అధికారులు పాఠశాలలో ప్రమాదకరంగా ఉన్న చెట్టు కొమ్మలను తొలగించారు. విద్యుత్ తీగలను అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

పశు వైద్యులతో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాసనాయుడు

మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించి పాడిరైతులకు అభివృద్ధికి కృషి చేయాలని మదనపల్లె పశుసంవార్ధకశాఖ ఉప సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్‌నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వైద్యశాలలో తంబళ్లపల్లె, పెద్దమండ్యం మండలాల సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. పాడి పశువులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందివ్వాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో రైతులకు చేరువ చేయాలని సూచించారు. సహాయ సంచాలకులు డాక్టర్ సుమిత్ర, తంబళ్లపల్లె పశు వైద్యాధికారి డాక్టర్ విక్రమ్ రెడ్డి, పెద్దమండ్యం పశువైద్య అధికారులు డాక్టర్ ఉస్మాన్, చరిత, సిబ్బంది పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-కలికిరి : కలికిరి పాలిటెక్నిక్ కళాశాలలో కౌన్సిలింగ్ ద్వారా ప్రవేశాలు పూర్తయిన అనంతరం మిగిలి ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు సాంకేతిక విద్య శాఖ డైరెక్టర్ విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు శ్రీనివాసులు తెలిపారు. పదవతరగతి ఉత్తీర్ణులై ఉండి పాలిటెక్నిక్ కళాశాలలో చేరదలుచుకున్న విద్యార్థులు ఈనెల 4న సాయంత్రం 5గంటల లోపు దరఖాస్తు చేసుకొని 5వ తేదీన ఉదయం 10 గంటలకు ఒరిజి నల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. ఇతర వివరాల కొరకు 9505504200, 9000498523 నంబర్లను సంప్రదించవలనని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

ప్రజాశక్తి-గాలివీడు : అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసిం హారెడ్డి పేర్కొన్నారు. గురువారం అరవీడు గాండ్లపల్లి ఉన్నత పాఠశాలలో ఎస్‌టి యు స్టేట్ కౌన్సిలర్ కుడుముల రామకృష్ణారెడ్డి ఇంగ్లీష్ ఉపాధ్యా యు లుగా ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా ఆయన ముఖ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణారెడ్డి ఉపాధ్యాయ వృత్తితో పాటు ఎస్‌టియులో ప్రత్యేక పాత్ర పోషించారని అన్నారు. ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రఘునాథరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజ యభాస్కర్‌రెడ్డి, వైఎస్ ఎంపిపి మిట్టపల్లి. యదుభూషన్‌రెడ్డి, నూలివీడు సర్పంచ్ ఉమాపతిరెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆవుల. నాగభూషణ్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాలు, నిందితుడి అరెస్టు చూపుతున్న ఎస్‌డిపిఒ

ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి-చిన్నమండెం

చోరీకి గురైన రూ.8 లక్షల విలువ చేసే ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని, షేక్ సద్దాం అనే నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్‌డిపిఒ కృష్ణమోహన్ తెలిపారు. శుక్రవారం చిన్న మండెం పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితుడి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి పట్టణం రాజులకాలనీ చెందిన సుభాన్ సద్దాం కొడుకు షేక్ సద్దాం వృత్తి రీత్యా మెకానిక్ అని తెలిపారు. జల్సాలకు అలవాటు పడి ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడటం అలవాటు చేసుకున్నాడని పేర్కొన్నారు. రాయచోటి, చిన్నమండెం, కలకడ మండలాల్లో ఆరు బైక్‌లను దొంగించాడని తెలిపారు. రెండు రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌లు, ఒక డిస్కవర్ బైక్ చిన్నమండెంకు చెందిన వారివని, రెండు రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ కలకడకు చెందిన వారివని, ఒక పల్సర్ బైక్ రాయచోటికి చెందిన వ్యకిగా గుర్తించినట్లు తెలిపారు. గత నెల 31న తూర్పుపల్లి క్రాస్ వద్ద ఎస్ఐ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానంగా ఉన్న సద్దాంను అదుపులోకి తీసుకొని అతని విచారించగా దొంగిలించిన బైక్‌ల వివరాల గురించి వెల్లడించాడని తెలిపారు. నింది తుడి వద్ద నుంచి రూ.8లక్షలు విలువ చేసే ఆరు బైక్‌లను స్వాధీనం చేసుకొని కేసునమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. సమావేశంలో సిఐ వరప్రసాద్, ఎస్ఐ సుధాకర్, ఎఎస్ఐ అంజిరెడ్డి పాల్గొన్నారు.

కారు, బైక్ ఢీ : ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-చిన్నమండెం

చిన్నమండెం–మదనపల్లి జాతీయ రహదారిలోని హెచ్‌పి బంకు వద్ద శుక్రవారం ఉదయం జరిగిన ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. చిన్నరసుపల్లికి చెందిన వినోద్ అనే వ్యక్తి, కర్ణాటకకు మరో వ్యక్తి ఇరువురు గాయపడ్డారు. ప్రమాదం జరిగినచోట కారు ఆపకుండా కారు వెళ్లిపోయినట్లు స్థానికులు తెలిపారు. గాయపడినవారిని హుటాహుటిన అంబులెన్స్‌లో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు విచారణ చేపట్టారు.

హనుమాన్ ఆలయంలో చోరీ

ప్రజాశక్తి-పీలేరు : మండల పరిధిలోని ఎర్రగుంటపల్లి పంచాయతీ, ముడుపు వేములవారిపల్లె సమీపంలోని హనుమాన్ ఆలయంలో చోరీ జరిగింది. ఆలయ నిర్వాహకులు శుక్రవారం గుడికి వచ్చి చూడగా హుండీ మాయమైం ఉండడం చూసి, వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఆలయ పునర్నిర్మాణం జరిగినప్పటి నుంచి ఇప్పటివరకు హుండి తెరవలేదని, ఆలయ నిర్వాహకులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాలలో తెలిపారు. పోలీసులు కేసు నమోదు చసి దర్యాప్తు చేపట్టారు.

చోరీకి గురైన హనుమాన్ ఆలయం